క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



భూపాలపల్లి రూరల్: మండలంలోని నాగారం గ్రామంలో గొల్లకురుమ కులస్తుల ఆరాధ్య దైవమైనా బీరన్న ఉత్సవాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వమించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బావు గట్టయ్య, ఉప సర్పంచ్ అంబాల రవి గౌడ్, ఆజాంనగర్ ప్రెసిడెంట్ తడకల రాజు, నాయకులు అంబాల శ్రీనివాస్, గంగులు, మధునయ్య, అంబాల దేవేందర్, దేవేందర్, పర్వతాలు, సమ్మయ్య, బోజ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

టేకుమట్ల(రేగొండ): రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విత్తనాలు మండల కేంద్రంలోని ఆగ్రోస్ షాపులో సిద్దంగా ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు 30 కిలోలకుగాను రూ.842.70 చెల్లించవలసి ఉంటుందన్నారు. వరి పంట వెసే రైతులు తప్పని సరిగా ఈ పచ్చిరొట్టె విత్తనాలు తొలకరి దక్కి దున్ని చల్లుకోని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నితే భూమి సారవంతం కావడమో కాకుండా పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. జీలుగు విత్తనాలు కావల్సిన రైతులు పట్టా పాస్‌బుక్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం




మహదేవపూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను తహసీల్దార్ మాధవి సోమవారం ప్రారంభించారు. మూడు రోజులు కార్యాలయంలో ఆధార్ కేంద్రం ఉంటుందని, ప్రజలు ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అలాగే నూతన ఆధార్ కార్డులు పొందేవారు సరైన పత్రాలతో ఆధార్ కార్డు తీసుకోవాలని సూచించారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

కాటారం: మండలంలోని విలాసాగర్ గ్రామ పెద్ద చెరువు నుంచి సోమవారం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. గంగారం గ్రామ శివారులో ఖరీదు చేసిన భూమిన చదును చేసేందుకు పెద్దపల్లి జిల్లాకు చెందిన ఓ పార్టీ నాయకుడు అక్రమంగా మట్టి తవ్వకాలకు చేస్తున్నట్లు తెలిసింది. మూడు జేసీబీల ద్వారా చెరువులో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపట్టి 70 ట్రాక్టర్ల ద్వారా రవాణా చేపట్టినట్లు స్థానికులు తెలిపారు. రైతులు నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది మట్టితరలింపును నిలిపివేశారు. కాగా రెండు రోజులుగా మట్టి తరలింపు జరుగుతున్న అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం. పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతోనే అధికారులు గమ్మున ఉన్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ డీఈఈ సతీశ్‌ను వివరణ కోరగా చెరువులో అక్రమ మట్టి తరలింపు విషయం తమ దృష్టికి వచ్చిందని రెవెన్యూ, పోలీసుల దృష్టికి తీసుకెళ్లి చర్యలకు ఆదేశించామని తెలిపారు.

ఆర్థిక సాయం



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామంలో తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు చక్రపాణి ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి జిల్లా సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ సోమవారం రూ.25,000ల విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి తాడి కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశం ప్రభుత్వం నుంచి చెక్కును పంపించారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏరుకొండ సంపత్ గౌడ్, తిరుపతి, గ్రామ ఆరెల్లి రఘుపతి, మార్క సంతోష్, అంబటి రవీందర్, శివ శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేటలో బాలాజీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ సీసీ సంపత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రమాదేవి, కవిత, రజిత, లావణ్య, రైతులు ఉన్నారు.

కాటారం:మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి



మొగుళ్లపల్లి: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ



చిట్యాల: క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈఓ



పలిమెల: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ బుచ్చక్క



క్రీడలతో మానసికోల్లాసం

టేకుమట్ల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని వెలిశాలలో సీఎం కప్ క్రీడలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆటలు ఆడి ఉత్తేజపరిచారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను పోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుండి క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ అనిత, ఎంపీఓ సురేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ, క్రీడా నైపుణ్యతను వెలికితీయడం కోసమే ప్రభుత్వం సీఎం కప్ పేరిట క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలను సోమవారం జక్కు శ్రీహర్షిణిరాకేశ్, ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. క్రీడాకారులు తమ సత్తా చాటడానికి సీఎం కప్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు సొంతగా నగదు బహుమతులు ఇస్తానని ఆమె ప్రకటించారు. ట్రోఫీ విజేతలకు, అత్యుత్తమ ఆటను ప్రదర్శించిన జట్లకు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీటీసీలు తోట జనార్దన్, జాడి మహేశ్వరీ, మహేశ్ రవీందర్‌రావు, ఎస్సై థామస్‌రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

మహాముత్తారం: యువకులు క్రీడల్లో రాణించే విధంగా ముందుకెళ్లాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులు క్రీడలతో పాటు చదువులో రాణించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, జెడ్పీటీసీ లింగమల్ల శారద, ఎంపీపీ సుభద్ర, ఎంపీఓ శ్రీనావాస్‌రావు, ఎస్సై సుధాకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్లలో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మల్హర్: మండలంలోని తాడిచర్ల జూనియర్ కళాశాల ఆవరణలో సీఎం కప్ 2023 క్రీడ పోటీలను తాడిచర్ల ఎంపీటీసీ1 రావుల కల్పన మొగిళి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, మండల కోఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పలిమెల: సీఎం కప్ క్రీడలను గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురసం బుచ్చక్క అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ బుచ్చక్క ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్, ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత, చిడం నాగయ్య, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు వెంకటేశ్వర్లు, శేఖర్, వీరన్న పాల్గొన్నారు.

చిట్యాల: క్రీడలు మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీ సీఈఓ, మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్.విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సీఎం కప్ క్రీడలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడారంగంతో పాటు చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎస్సై ఎండీ షాఖాన్, ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు రాజ్‌మహ్మద్, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్‌రెడ్డి, సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీలు కట్కూరి పద్మనరేందర్, దబ్బెట అనిల్, పంచాయతీ సెక్రటరీ రవికుమార్, పీఈటీ లింగయ్య, భాస్కర్, స్వరూపరాణి, సమ్మయ్య, సాంబరాజు ఉన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో సీఎం కప్ 2023 పోటీలను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్ రావు తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ వినోద్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనితపున్నం చందర్‌రావు పాల్గొన్నారు.



మల్హర్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కల్పన



రేగొండలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



మహాముత్తారం: మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



మాట్లాడుతున్న సీఐ వేణుచందర్

టేకుమట్ల(రేగొండ): గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ వేణుచందర్ అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని గూడెపల్లిలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో ఇప్పటి వరకు ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే మరో ఐదు కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ కెమెరాల వల్ల గ్రామస్తులు ధైర్యంగా ఉండవచ్చని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాల్లోని కూడలీలలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి ప్రసాద్‌రావు, ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ప్రతీ వాడలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ రామ్ నర్సింహారెడ్డి సూచించారు. పట్టణంలోని సుభాష్ కాలనీలో సోమవారం ఆరు సీసీ కెమెరాలను సీఐ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వార్డు కౌన్సిలర్ మురళి, కాలనీవాసులు బాలరాజు, వెంకటేశ్, మేకల రాజు, వార్డుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

కాటారం: మండలంలోని గంగారంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాని కొనుగోలు చేసి ఓ ఇంట్లో నిల్వ చేశారనే పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించి, సుమారు 8 క్వింటళ్ల బియ్యాన్ని పట్టుకోని సీజ్ చేసినట్లు ఎస్సై2 తమశారెడ్డి వెల్లడించారు. ఇంటి యజమాని సత్యనారయణ, బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేసిన సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి

మహదేవపూర్: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా ముందుకెళ్తి పనులు చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ రాణి బాయి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుమూల అటవీ మండలమైన మహదేవపూర్ అభివృద్ధి కోసం డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేయాలని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని, నూతన భవనంలో అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయాలని తీర్మానం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో బెగుళూరు, సూరారం, రాపల్లికోట ల్లో గ్రామ పంచాయితీ భవనాలు నిర్మాణం చేయాలని తీర్మానించారు. మండలంలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభ ముందు తీసుకొచ్చారు. కుదురుపల్లి గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వెంటనే తాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని ఎంపీటీసీ చల్ల రమణ తిరుపతి రెడ్డి డిమాండ్ చేయగా, 24 గంటల్లోగా నీటి సమస్య పరిష్కారం చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ హామీ ఇచ్చారు. ధరణి సమస్యలు త్వరగా పరిష్కరించి రైతులకు మేలు చేయాలని ఎంపీటీసీ సభ్యులు కోరగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి కొత్త దరఖాస్తులను స్వీకరిస్తామని తహసీల్దార్ మాధవి చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, పుష్పాలత లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు జయశ్రీ,, అకుతోట సుధాకర్, దుర్గయ్య, సర్పంచ్‌లు పద్మ, లక్ష్మి సమ్మయ్య, రాజక్కా, మల్లమ్మ, మల్లయ్య, ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహసీల్దార్ మాధవి, ఏపీఓ రమేష్, ఏఈఓ ప్రభావతి, సీడీపీఓ రాధిక, ఏఈలు రవీందర్, వినయ్, కల్యాణ్, ఏపీఎం రవీందర్, పశువైద్యులు డా.మల్లేశం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాణిబాయి

ఆయిల్‌పామ్ పంట సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు ఉద్యాన, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి డీ.రమేష్ మాట్లాడుతూ.. ఆయిల్‌పాం సాగు, యాజమాన్య పద్ధతులు అందించే రాయితీ వివరాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రస్తుతం పండిస్తున్న అన్ని రకాల పంటలను మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంట కింద వేసుకొని ఆదాయం పొందాలని సూచించారు. సర్పంచ్ సునీత, ఏఈఓ సంధ్యారాణి, ఆయిల్ పాం కంపెనీ ప్రతినిధి రాజేందర్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలోని వల్లెకుంట, కొండంపేట గ్రామాలకు చెందిన యాందడ్ల రాజయ్యకు రూ.40 వేలు, పోటు రమేష్‌కు రూ.13,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిణి రాకేష్‌ల ఆదేశాల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల నాయకుడు వాల యాదగిరిరావు, కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, వల్లెకుంట ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, నాయకులు గట్టయ్య, వేల్పుల లచ్చన్న, యాదండ్ల రామన్న, కోడిశాల మల్లేష్, గడ్డం ముత్తయ్య, దామెర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి చెక్కు ఇస్తున్న నాయకులు

సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్: మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ భూక్య విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పేరిట కొత్త పొదుపు పథకం తపాలా శాఖ ద్వారా అమలు పరిచినట్లు తెలిపారు. ఈ పొదుపు పథకం కేవలం మహిళల కోసం వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడం కోసం రూపొందించారు. ఈ పథకంలో కనీసం రూ.1000 నుంచి రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రెండు సంవత్సరాల కాల పరిమితితో పొదుపు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఖాతా మీద త్రైమాసికానికి 7.5 శాతం వడ్డీ లభిస్తుందన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

టేకుమట్ల(రేగొండ): రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని కనిపర్తిలో రూ.20లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేదలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం రంగయ్యపల్లిలో రేసోజు బ్రహ్మచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్‌ఎస్ సభ్యత్వ ఇన్స్‌రెన్స్‌లో రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నాగుర్లపల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సుస్మాస్వరాజ్, వైద్యాధికారి హిమబిందు, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షులు కొలెపాక భిక్షపతి పాల్గొన్నారు.



కనిపర్తిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

చిట్యాల: మండలంలోని లక్ష్మీపూర్‌తండా గ్రామ ప్రజలు ఎల్లప్పుడు సుభిక్షంగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో శ్రీ అభయాంజనేయ నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు మమేకమై గ్రామంలో ఒక దేవాలయాన్ని నిర్మించుకోవడం ఎంతో ఆనంద దాయకమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాడని అన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్, స్థానిక సర్పంచ్ జవహర్‌లాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరెపల్లి మల్లయ్య, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, కత్తి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

కాటారం: మండలంలోని పలు గ్రామాల్లో పలు కారణాలతో ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురిని బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. దామెరకుంటలో పాముకాటుకు గురైన మాజీ ఉపసర్పంచ్ మొగిలి లచ్చయ్యను, లక్ష్మీపురం, గూడూరు గ్రామాల్లో ప్రమాదంలో గాయపడిన షేక్ సత్తాబి, కాల్వల వెంకటయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, తోడె శ్రీనివాస్‌రెడ్డి, గోనె రాజిరెడ్డి, బాసాని రామస్వామి, కాటికోట్ల పర్వతాలు, షేక్ రహూఫ్ ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎస్సై

చిట్యాల: మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పాలవ్యాపారి కల్లంపల్లి వెంకట్‌రావు ఇటీవల అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేసుకున్నాడు. దీంతో బాధితుడిని చిట్యాల ఎస్సై ఎండీ షాఖాన్ సోమవారం పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అలాగే ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమస్యలు లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ

కాటారం: గ్రామాల్లో సమస్యలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. సమ్మె విరమించి విధులకు హాజరైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు, సలహాలు చేశారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలని, గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని తెలిపారు. ఉపాధి పనులకు కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై జాగ్రత్త వహించాలని తెలిపారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే మావోయిస్టులకు ఎవరైన సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కిష్టారావుపేట గ్రామంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి

భూపాలపల్లి రూరల్: ఇంటింటికీ రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా ప్రచారకులు కొత్తూరు రవీందర్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచారకులు కొత్తూరి రవీందర్ మహారాజ్, మంద రమేష్, దొమ్మటి రవీందర్, రాజ్ కుమార్, కుమార్, రవి, శ్రీనివాస్, వివిధ మండలాల కర్తలు నాగరాజు, మహర్షి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు